రాగం :

తాళం :

రచన : కరుణశ్రీ

సంగీతం :

గానం :

# 126. తెలుగుదనము వంటి తీయందనము లేదు

తెలుగుదనము వంటి తీయందనము లేదు

తెనుగు కవులవంటి ఘనులు లేరు

తెనుగు తల్లి సాధుజన కల్పవల్లి రా

లలిత సుగుణజాల! తెలుగు బాల!

కష్టబెట్టబోకు కన్నతల్లి మనసు

నష్టబెట్టబోకు నాన్న పనులు

తల్లిదండ్రులన్న దైవసన్నిభులురా

లలిత సుగుణజాల! తెలుగు బాల!

బ్రతికినన్ని నాళ్ళు ఫలము లిచ్చుటె గాదు

చచ్చికూడ చీల్చి యిచ్చు తనువు

త్యాగభావమునకు తరువులే గురువులు

లలిత సుగుణజాల! తెలుగు బాల!

దొరలు దోచలేరు దొంగలెత్తుకపోరు

భ్రాతృజనము వచ్చి పంచుకోరు

విశ్వవర్ధనంబు విద్యాధనంబురా

లలిత సుగుణజాల! తెలుగు బాల!